జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | గురువారం 5 నవంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.20 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విద్యాసంస్థల ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి

డబుల్ ధమాకా!

2,21,500 ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తి..

మరో 1.90 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో

ఐదు నగరాల్లో జీ+5 ఇందిరమ్మ టవర్లు..

రూ.40 వేల కోట్లతో ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో ఈ దీపావళిని ప్రత్యేకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటికే గృహప్రవేశాలు పూర్తయిన ఇళ్లలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో వేడుకలు నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారులతో పాటు ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. పేదల ఇళ్లలో వెలిగే ప్రతి దీపం ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ప్రతీకగా నిలవాలని పేర్కొన్నారు.



గౌ॥ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు
ముఖ్యమంత్రి



ఆదర్శ గ్రామంగా లింగంపల్లి కుర్దును తీర్చిదిద్దాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి)

నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఉపాధి హామీ పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లాలోని గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడంతో పాటు, నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టి పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలపాలన్నదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. బుధవారం లింగంపేట మండలంలోని లింగంపల్లి కుర్దు గ్రామంలో పర్యటించి, గ్రామంలో చేపడుతున్న ప్లాస్టిక్ రహిత కార్యక్రమాలు, నీటి సంరక్షణ నిర్మాణాలు, పారిశుద్ధ్య పనులు, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో గ్రామస్థులు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే తడకల్ గ్రామంలోని ఎండ్రియాల్, దోమకొండ మండలంలోని గోటిముక్కల గ్రామాల్లో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కార్యక్రమాలు



డంపింగ్ యార్డును సందర్శించిన కలెక్టర్

బయో మైనింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశం

రోడ్లపై పశువులను వదిలితే.. కేసులు పెట్టండి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) : ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును కలెక్టర్ బుధవారం సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికి తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. ప్రతి రోజు సగటున 600 మెట్రిక్ టన్నుల చెత్తను బయో మైనింగ్ జరుపుతుండగా, దానిని వెయ్యి మెట్రిక్ టన్నులకు పెంచాలని కలెక్టర్ సూచించారు. డంపింగ్ యార్డు ప్రాంతంలో ఖాళీ స్థలాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనం పెంపొందించాలని అన్నారు.

నిజాంసాగర్ నీటిని తాగునీటి కోసమే వినియోగించాలి



సాగునీటికి నీటి విడుదల ఉండదు..

రైతులు పంటల సాగుపై అచితూచి నిర్ణయం తీసుకోవాలి

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బుస్సాపూర్‌లో వీధి రహదారికి అడ్డుకట్ట



12 ఏళ్లుగా వినియోగంలో ఉన్న దారిపై హక్కుల వివాదం

రాళ్లు అడ్డుపెట్టి రాకపోకలకు ఆటంకం

100 కుటుంబాలకు ఇబ్బందులు

ఫిర్యాదు చేసినా స్పందనేది?

గ్రామపంచాయతీ పాలకవర్గం మౌనం ఎందుకు

7వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం సంతోషకరం

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ భాగ్యవతి

ఎల్లారెడ్డి, నవంబర్ -4(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన జక్కుల బాలమణికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ భాగ్యవతి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోఆప్షన్ సభ్యులు పప్పు వెంకటేశం మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ప్రత్యేక కృషితో దాదాపు 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యంగా 7వ వార్డులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.7వ వార్డులో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నాం. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వార్డు అభివృద్ధికి సహకరిస్తున్న



మున్సిపల్ వైస్ చైర్మన్ భాగ్యవతి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ భాగ్యవతి, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కౌన్సిలర్లు గాయత్రి, శ్యామ్, మహేశ్వరి, విద్యాసాగర్, మహమ్మద్ ఉన్నిస్, రఫిక్, దుంపల మంజుల, శంకర్ అటుకూరి, చంద్రన్న, సయ్యద్ గఫర్, సిద్ధి శ్రీధర్, తిరుపతి, శివానంద్, దశరథ్, కోఆప్షన్ సభ్యులు వసీం, వహీద్, పప్పు వెంకటి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన 8వార్డు కౌన్సిలర్

ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న సిద్ధి శ్రీధర్

ఎల్లారెడ్డి, నవంబర్ -4(ప్రజా జ్యోతి) పట్టణంలోని 8వ వార్డులో మృతి చెందిన కంట్రపల్లి కిషన్ కుటుంబానికి అంత్యక్రియల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని వార్డ్ కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా అందజేశారు. అనారోగ్యంతో కంట్రపల్లి కిషన్ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శ్రీధర్ గుప్తా మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.8వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన శ్రీధర్ గుప్తా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. ఇప్పటికే ఆడబిడ్డ జన్మిస్తే రూ.11 వేలు, ఆడబిడ్డ వివాహానికి రూ.10 వేలు అందజేస్తూ హామీలను నెరవేర్చారు. వార్డు ప్రజల కోసం



బాడీ ఫ్రీజర్ బాక్స్ ఇచ్చారు. వార్డులో రెండు బోర్లు తవ్వించి విద్యుత్ మోటార్లు సమకూర్చారు.ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు ఇస్తానని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని తాజాగా నిలబెట్టుకున్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత మొండిచేయి చూపే నాయకులకు భిన్నంగా, ఇచ్చిన మాటకు కట్టుబడి సేవ చేస్తున్నారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూడా అయిన సిద్ధి శ్రీధర్ గుప్తా ఏ పార్టీతో సంబంధం లేకుండా స్వతంత్రంగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచి, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని వార్డు ప్రజలు తెలిపారు.

ఆదర్శ గ్రామంగా లింగంపల్లి కుర్దును తీర్చిదిద్దాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి)
నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఉపాధి హామీ పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లాలోని గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడంతో పాటు, నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టి పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలపాలన్నదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. బుధవారం లింగంపేట మండలంలోని లింగంపల్లి కుర్ద గ్రామంలో పర్యటించి, గ్రామంలో చేపడుతున్న ప్లాస్టిక్ రహిత కార్యక్రమాలు, నీటి సంరక్షణ నిర్మాణాలు, పారిశుద్ధ్య పనులు, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో గ్రామస్థులు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే తడకల్ గ్రామంలోని ఎండ్రియాల్, దోమకొండ మండలంలోని గోటిముక్కల గ్రామాల్లో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కార్యక్రమాలు చేపట్టామని, తాజాగా లింగంపల్లి కుర్ద గ్రామాన్ని మూడో ప్లాస్టిక్ రహిత గ్రామంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, పర్యావరణ హిత ఇటుకల తయారీ, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమన్నారు గ్రామంలో నీటి సంరక్షణ, పారిశుద్ధ్య పనుల పరిశీలన గ్రామంలో పర్యటించిన కలెక్టర్ పైకప్పులపై పడే వర్షపు నీటి సేకరణ నిర్మాణాలు, ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తతో పాటు నాలుగు రకాల చెత్తను వేర్వేరుగా సేకరించే విధానం, మురుగునీటి కాలువల వ్యవస్థ, ప్రతి ఇంటి వద్ద, సామూహికంగా నిర్మిస్తున్న ఇంకుడు గుంతలు, బోరుబావుల పునరుద్ధరణ, భూగర్భ జలాల పెంపునకు చేపడుతున్న నిర్మాణాలను పరిశీలించారు. ప్రతి ఇంటి వద్ద నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టడం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాలను పెంపొందించాలని సూచించారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు, బోరుబావుల పునరుద్ధరణ, పైకప్పులపై పడే వర్షపు నీటి సేకరణ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. లింగంపల్లి కుర్ద గ్రామంలో 1.2 మీటర్ల పొడవు, 1.2 మీటర్ల వెడల్పు, 1.8 మీటర్ల లోతుతో నిర్మించే ఇంకుడు గుంతకు సుమారు రూ.6,500 అంచనా వ్యయం అవుతుందని వివరించారు.
ఉపాధి హామీ పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన





సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామస్థులు ఉపాధి హామీ పనుల్లో అధిక సంఖ్యలో పాల్గొనడం, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణను సమర్థవంతంగా నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ పనులను ప్రజలందరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి.
ఎల్‌నినో ప్రభావంతో రాబోయే కాలంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు రాబోయే రబీ సీజన్‌లో వరి సాగుపైనే ఆధారపడకుండా జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని, సాగులో తగిన జాగ్రత్తలు పాటించి నష్టాలు రాకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయాలని తెలిపారు. కూరగాయల సాగు, ఆయిల్‌పామ్ తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిందు సేద్యం ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులు, ఆదాయం పొందవచ్చని వివరించారు. జిల్లాలో జొన్నల సాగుకు అవసరమైన విత్తనాల పరిమితిని 8 క్వింటాళ్లకు పెంచాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్‌ను ఆదేశించారు.

విద్యార్థుల ప్రదర్శనలను అభినందించిన కలెక్టర్
ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఆవశ్యకతపై పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యరూపకాలు, పాటలను కలెక్టర్ తిలకించారు. విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చారని అభినందిస్తూ, చిన్న వయస్సు నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఇళ్లలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు.

చెరువుకట్టపై మొక్కల పెంపకం, సౌర విద్యుత్‌కు చర్యలు
అనంతరం గ్రామ చెరువుకట్టను పరిశీలించి, కట్టపై మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. చెరువుకట్ట పరిసరాలను పచ్చదనంతో తీర్చిదిద్దాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను గ్రామస్థులు తీసుకోవాలని సూచించారు. చెరువుకట్ట ఆవరణలో సౌర విద్యుత్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించి, సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మొక్క నాటి, సౌర విద్యుత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అదర్శ గ్రామాల నిర్మాణం
గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువత, విద్యార్థులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, తడి, పొడి చెత్తను వేరు చేయడం, నీటిని పొదుపుగా వినియోగించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డిప్యూటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సురేందర్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, సర్పంచ్ ప్రత్యూష సాయిరాం, ఉపసర్పంచ్ కుమ్మరి సంతోష్ కుమార్, తహసీల్దార్, ఎంపీడీవో ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, రైతులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీద గోడ గడియారాలు అందజేత



ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 4 లింగ పేట మండలంలోని లింగంపల్లి కుర్ద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్ గోడగడియారం అందజేశారు, గ్రామంలో పర్యటించిన కలెక్టర్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్ల సాయిరాం యాదవ్ మరియు అదనపు కలెక్టర్ గిరి, మండల అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంట ఆయిల్ ఫామ్

జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా అంబర్‌పేట్ గ్రామానికి చెందిన రైతు శ్రీ ప్రవీణ్ రావు గారి ఆయిల్ పామ్ తోటను సందర్శించి, ఆయిల్ పామ్ సాగు విధానం, పంట దిగుబడి, ఆదాయం మరియు ప్రభుత్వ రాయితీలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు ప్రవీణ్ రావు మాట్లాడుతూ, తాను గత నాలుగు సంవత్సరాలుగా ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నానని, ప్రస్తుతం పంట దిగుబడి ప్రారంభమైందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 10 సార్లు గెలల కోత (కట్టింగ్) చేపట్టి, సుమారు 10 టన్నుల ఆయిల్ పామ్ గెలలను దిగుబడిగా పొందినట్లు వెల్లడించారు. దీని ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.2,50,000 ఆదాయం లభించిందని, తక్కువ సమయంలోనే మంచి ఆదాయం రావడంతో తాను ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపారు. ఆయిల్ పామ్ పంట దీర్ఘకాలికంగా రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే పంట అని తన అనుభవాన్ని ఇతర రైతులతో పంచుకున్నారు.
ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఎల్‌నినో ప్రభావం మరియు నీటి లభ్యతలో ఎదురవుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల మార్పిడిపై దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగును ఒక ప్రత్యామ్నాయ వాణిజ్య పంటగా పరిశీలించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను కూడా ప్రభుత్వ రాయితీపై అందించడం జరుగుతుందని, కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ముందుకు రావాలని రైతు ప్రవీణ్ రావు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్రీమతి జ్యోతి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు పలు రకాల రాయితీలు మరియు ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఒక ఎకరానికి సంవత్సరానికి రూ.4,200 చొప్పున నిర్వహణ ఖర్చుల నిమిత్తం రాయితీ అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై కూడా అర్హత మేరకు రాయితీ కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఆయిల్ పామ్ పంట ఒకసారి నాటిన తరువాత దీర్ఘకాలం పాటు దిగుబడిని అందించే పంట అని, రైతులకు నిరంతర ఆదాయ అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేయదలచిన రైతులు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించి సాగు విధానం, మొక్కల లభ్యత, రాయితీలు మరియు ఇతర ప్రభుత్వ ప్రోత్సాహకాలపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్రీమతి జ్యోతి, కామారెడ్డి ఉద్యాన అధికారి సుమన్, ఉద్యాన విస్తరణ అధికారి బాపురెడ్డి, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ మేనేజర్ చంద్రబాబు, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, ఆయిల్ పామ్ సిబ్బంది హిమకుమార్, అరుణ్, శివ, సత్యనారాయణ, కిరణ్, అంబర్‌పేట్ గ్రామ సర్పంచ్, అంబర్‌పేట్ మరియు దోమకొండ ఏఈఓ , రైతులు తదితరులు పాల్గొన్నారు.



నిజాంసాగర్ నీటిని తాగునీటి కోసమే వినియోగించాలి

సాగునీటికి నీటి విడుదల ఉండదు.. రైతులు పంటల సాగుపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలి

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బీర్కూర్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాల కోసమే వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నందున రైతులు, ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామంలో విబిజి రామ్ జి నిధుల కింద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘ భవనాన్ని, రూ.30 లక్షలతో నిర్మించిన ఆహార ధాన్యాల నిల్వ కేంద్రాన్ని మంగళవారం పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులు నూతన భవనాన్ని సమావేశాలు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ధాన్య నిల్వ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ



భవనాలు మహిళా సంఘాల కార్యకలాపాలకు, రైతులకు ధాన్యం నిల్వ చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి
నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి తాగునీటి అవసరాల కోసమే నీటిని విడుదల చేయాలని, సాగునీటి కోసం నీటిని విడుదల చేయకూడదని ప్రభుత్వం ఆదేశించినట్లు పోచారం వివరించారు. రైతులు ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకొని తమ బోర్లలో నీటి లభ్యతను పరిశీలించుకోవాలని, విద్యుత్ కోతలు, సాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వరి పంటకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని, నీటి



లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు, రైతులు నీటిని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, రాష్ట్ర మాజీ ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మద్దినేని నాగరాజకుమారి, నాగేశ్వరరావు, స్థానిక నాయకులు గంగాధర్, శంకర్, విజయ్ ప్రకాష్, రఘు, మేకల విట్టల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నిల్వ సదుపాయం.. మహిళలకు సమావేశ భవనం!







రైతునగర్‌లో రూ.40 లక్షలతో నూతన భవనాలు ప్రారంభం

ముఖ్యఅతిథిగా

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

బీర్కూర్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని పేర్కొన్నారు. రైతునగర్ గ్రామంలో వివిజి రామ్ జి పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సమైక్య సంఘం భవనాన్ని, రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన ధాన్య నిల్వ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి మహిళా సంఘం భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు సంఘటితంగా పనిచేస్తూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బాన్సువాడ నియోజకవర్గం వరి ధాన్యం ఉత్పత్తిలో ముందంజలో ఉందని, బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ తదితర మండలాల్లో రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో నిర్మించిన ధాన్య నిల్వ కేంద్రం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడంతో పాటు, నిల్వ సౌకర్యాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో రైతునగర్ గ్రామం అభివృద్ధి చెందడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అలాగే, కళ్యాణ మండపానికి అనుబంధ భవన నిర్మాణానికి సహకారం అందించిన దాత నాగేశ్వరరావును కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ అభివృద్ధిలో దాతలు, ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ సవాయిసింగ్, ఎంపీడీఓ శ్రీనిధి, రైతు నగర్ సర్పంచ్ నాగరాజకుమారి నాగేశ్వరరావు ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 4 లింగంపేట మండలంలోని లింగంపల్లి కుర్దు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు, ఆయన మాట్లాడుతూ గ్రామంలో నీటి సంరక్షణ ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రజలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధి హామీ పనుల్లో ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు, గ్రామాన్ని నీటి సంరక్షణ మరియు ఇతర కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది,, గ్రామ సర్పంచ్ సాయిరాం యాదవ్, తదితరులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 4 లింగంపేట్ మండలంలోని లింగంపల్లి కుర్దు గ్రామంలో బుధవారం ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ లింగంపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు, గ్రామంలో నిర్మించిన సోప్ పిట్లను పరిశీలించారు, ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ ఎన్ వై గిరి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పబ్లిక్ స్పీకింగ్‌పై ప్రత్యేక శిక్షణ

ఆత్మవిశ్వాసం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాల పెంపునకు కార్యక్రమం

బీర్కూర్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో బీర్కూర్‌లోని సన్‌రైజ్ స్కూల్‌లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వ తేజస్ ట్రైనింగ్ ఆ కౌన్సెలింగ్ సర్వీసెస్ సహకారంతో “ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ – – 21వ శతాబ్దపు నైపుణ్యాలు” అనే అంశంపై ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శిక్షకులు శ్రీహరి తిరునగరి విద్యార్థులకు పబ్లిక్ స్పీకింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, వేదికపై మాట్లాడే నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. తమ ఆలోచనలను స్పష్టంగా, ధైర్యంగా వ్యక్తపరచడం, సభల్లో ఎలాంటి భయం లేకుండా మాట్లాడడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు వేదికపై మాట్లాడే భయాన్ని అధిగమించడంతో పాటు, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్, నాయకత్వం, ఆత్మవిశ్వాసం వంటి 21వ శతాబ్దపు నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే సన్‌రైజ్ స్కూల్ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఇలాంటి వినూత్న శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు.



చారిత్రక రాతి చిత్రాలను పరిరక్షించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి



లింగం పెట్ నవంబర్ 04 (ప్రజా జ్యోతి)సందర్శకులు సులభంగా వీక్షించేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌దలింగంపేట మండలం ఎల్లమ్మ తండా సమీపంలోని ఖందకాల ప్రాంతంలో ఉన్న చారిత్రక రాతి చిత్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాతిపై చిత్రించిన ప్రాచీన చిత్రాలను స్వయంగా వీక్షించి, వాటి ప్రత్యేకతలు, చారిత్రక ప్రాధాన్యతను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాంతంలోని రాతిపై వీబీ––జీ రామ్ జీ అనే అక్షరాలు రాసి ఉండటాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్రాంతం ప్రధాన రహదారికి సమీపంలో ఉండటంతో పర్యాటకులు సులభంగా చేరుకుని చారిత్రక రాతి చిత్రాలను వీక్షించేందుకు అనుకూలంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చారిత్రక వారసత్వ సంపదను భావితరాలకు అందించేలా పరిరక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. రాతి చిత్రాల చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, సందర్శకులు సులభంగా వీక్షించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయమైన చారిత్రక పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఎంపీడీఓకు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేందర్, మండల రెవెన్యూ అధికారి, ఎంపీడీఓ ప్రవీణ్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) మహిళా సంఘాల బలోపేతానికి, రైతుల ధాన్య నిల్వకు నూతన భవనాలు ఎంతో ఉపయోగకరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బాన్సువాడ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని సూచించారు.బాన్సువాడ నియోజకవర్గంలోని రైతునగర్ గ్రామంలో వివిజి రామ్ పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామైక్య సంఘం భవనాన్ని, రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన ధాన్య నిల్వ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి గ్రామైక్య సంఘం భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మహిళలు సంఘటితంగా పనిచేస్తూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.బాన్సువాడ నియోజకవర్గం వరి ధాన్యం ఉత్పత్తిలో ముందంజలో ఉందని, బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ తదితర మండలాల్లో రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలోనే ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు నిర్మించిన కేంద్రం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడంతో పాటు, రైతులు మిల్లులు, దళారులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని పేర్కొన్నారు.

బాన్సువాడ శాసనసభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో రైతునగర్ గ్రామం ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అలాగే, కళ్యాణ మండపానికి అనుబంధ భవన నిర్మాణానికి సహకారం అందించిన దాత నాగేశ్వరరావు



సేవలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ అభివృద్ధికి దాతలు, ప్రజలు అందించే సహకారం ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ శాసనసభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అగ్రోస్ చైర్మన్, ఆర్డీఓ, స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బీబీపేట్ పిఎసిఎస్ కు స్థలం కేటాయింపు



యాదారం గ్రామ ప్రజలు

ప్రజా జ్యోతి బీబీపేట్ నవంబర్ 04 బీబీపేట మండలం యాదారం గ్రామంలో కోనాపూర్ శివారులో గల 822 సర్వే నంబర్ లోని 7ఎకరాల 12 గుంటలను యాదారం గ్రామస్తులు గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా బీబీపేట ప్రాథమిక సహకార సంఘానికి అందించారు యాదారం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రభుత్వ స్థలాన్ని చైర్మన్ సుతారి రమేశ్ కి రైస్ మిల్లు మరియు గోదాం నిర్మించడానికి గ్రామం తరపున ఇస్తున్నామని తెలిపారు. ఇందుకు సహకరించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు చైర్మన్ సుతారి రమేశ్ మాట్లాడుతూ అడగగానే స్థలాన్ని కేటాయించిన యాదారం గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలకు మండల రైతుల పక్షాన మరియు మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేసారు ఇట్టి కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు పార్షగౌడ్, గోపాలరావు, మాజీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి ఏఎంసి చైర్మెన్ రాజు బీబీపేట ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమగౌడ్ సాయినాథ్ యాదారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు బ్యాంకుల ద్వారా రుణ అమలు చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) అర్హులైన రైతులకు రుణాల పునర్వ్యవస్థీకరణ, రీషెడ్యూలింగ్, మారటోరియం సదుపాయాలు కల్పించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌దకామారెడ్డి జిల్లాలో కరువు ప్రభావిత మండలాల రైతులకు బ్యాంకుల ద్వారా రుణ ఉపశమన చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ (విపత్తు నిర్వహణ–I) శాఖ జారీ చేసిన జీవో నంబర్ 03, తేదీ 24.10.2026 ప్రకారం కరువు ప్రభావిత ప్రాంతాల రైతులకు అందించాల్సిన బ్యాంకింగ్ సంబంధిత ఉపశమన చర్యలపై బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జుక్కల్, పెద్ద కొడప్గల్, సదాశివనగర్, మద్నూర్ (మొహమ్మద్‌నగర్) మండలాలను మధ్యస్థ తీవ్రతతో కూడిన కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో అర్హులైన రైతులకు పంట రుణాలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాల పునర్వ్యవస్థీకరణ, రుణాల రీషెడ్యూలింగ్, మారటోరియం తదితర వర్తించే ఉపశమన సదుపాయాలను నిబంధనల ప్రకారం కల్పించాలని సూచించారు. రైతులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా బ్యాంకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రైతులు కేవలం వరి సాగుపైనే ఆధారపడకుండా నీటి లభ్యతను బట్టి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, మత్స్య సంపద, గొర్రెలు, మేకలు, పందుల పెంపకం వంటి అనుబంధ రంగాలను ప్రోత్సహించాలని, వీటికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని బ్యాంకులు అందించాలని సూచించారు. రుణమాఫీ, రుణాల రీషెడ్యూలింగ్, రుణాల పునర్వ్యవస్థీకరణ మధ్య ఉన్న తేడాలను రైతులకు వివరించాలని, అదనపు రుణ సదుపాయాలు, పంటల బీమా పథకాలపై అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లోని రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా బ్యాంకులు, వ్యవసాయ, పశుసంవర్ధక మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి, ఆర్‌బీఐ ఎల్‌డీఓ, వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారులు, డీఆర్‌డీఏ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాతృ మరణాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) ప్రతి గర్భిణీకి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లాలో మాతృ మరణాలను గణనీయంగా తగ్గించేందుకు వైద్య, ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీకి నాణ్యమైన వైద్య సేవలు అందించి, సురక్షిత ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్ష సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇటీవల నమోదైన మాతృ మరణాల వివరాలు, వాటికి దారితీసిన వైద్యపరమైన, సామాజిక, వ్యవస్థాపరమైన కారణాలను సమగ్రంగా సమీక్షించారు. ప్రతి ఘటనలో చోటుచేసుకున్న లోపాలను గుర్తించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గర్భిణీని గర్భధారణ ప్రారంభ దశలోనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదు చేయాలని, నిర్ణీత సమయంలో గర్భిణీ పరీక్షలు నిర్వహిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. తీవ్రమైన రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు ఉన్న గర్భిణీలను అధిక ప్రమాద గర్భిణీలుగా గుర్తించి, ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అందించాలని ఆదేశించారు. ప్రసవాలు ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లోనే జరిగేలా గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని, ఇంటి ప్రసవాలను పూర్తిగా నివారించాలని స్పష్టం చేశారు. గర్భిణీలలో ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే 108, 102 వాహనాల ద్వారా ఆలస్యం చేయకుండా ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించాలని, రోగి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని ముందుగానే సంబంధిత ఆసుపత్రికి చేరవేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర ప్రసూతి సేవలు, శస్త్రచికిత్స సదుపాయాలు, అవసరమైన రక్త నిల్వలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గర్భిణీ ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.మాతృ మరణాల సమీక్షలో గుర్తించిన లోపాలను నిర్దిష్ట గడువులోగా సరిదిద్దాలని, సంబంధిత అధికారులు తమ పరిధిలోని ఆరోగ్య సేవల అమలుపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి, మాతా శిశు ఆరోగ్య కార్యక్రమ అధికారి డాక్టర్ వి.ఎం., ఫాగ్సీ ప్రతినిధి డాక్టర్ కె. నరేందర్ రెడ్డి, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ విజయకృష్ణ, డాక్టర్ రామిరెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ డి. రవీందర్ గౌడ్, శిశు వైద్య విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ పి. శిరీష, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తతే శ్రీరామరక్ష

విద్యార్థులు, ఉపాధ్యాయులకు పోలీసుల అవగాహన





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) సైబర్ జాగరూకత దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా డీ4సీ ఆధ్వర్యంలో సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరయ్య, డీ4సీ ఎస్ఐ నరేష్ నేతృత్వంలో సదాశివనగర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మీ డబ్బు – – మీ క్లిక్ -- మీ ఎంపిక” అనే నినాదంతో ఆన్‌లైన్ ప్రకటనల మోసాలు, క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాల చోరీ, షేర్ల మార్కెట్, పెట్టుబడుల పేరుతో జరిగే మోసాల గురించి వివరించారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సందేశాలు, కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని అవగాహన కల్పించారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైనప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా ఎఎఇ.ఎఎవతీఎతీఅఎవ.స్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సీఐ వీరయ్య, డీ4సీ ఎస్ఐ నరేష్, పోలీసు సిబ్బంది ప్రవీణ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.సైబర్ నేరాలపై అవగాహనే తొలి రక్షణ అప్రమత్తతతోనే మన డబ్బుకు, వ్యక్తిగత సమాచారానికి భద్రత.

ఆపదలో ఉన్న వ్యక్తికి ఆపన్నహస్తం అందించిన

తిమ్మక్ పల్లి యువకుడు గుర్రాల నవీన్!

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తి ఆపరేషన్ కోసం హుటాహుటిన హైదరాబాద్‌కు పయనం

నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న యువకుడు

కామారెడ్డి రూరల్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని కామారెడ్డి మండలం తిమ్మాపల్లి గ్రామానికి చెందిన యువకుడు గుర్రాల నవీన్ నిరూపించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరమని తెలిసిన వెంటనే స్పందించి, ఏమాత్రం ఆలస్యం చేయకుండా హైదరాబాద్‌కు బయలుదేరి రక్తదానం చేసి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భయమల్ల శ్రీకాంత్‌కు ఆపరేషన్ కోసం అత్యవసరంగా రక్తం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న గుర్రాల నవీన్ వెంటనే స్పందించి హుటాహుటిన హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన రక్తాన్ని దానం చేసి శ్రీకాంత్‌కు ఆపన్నహస్తం అందించారు. అత్యవసర సమయంలో తన సమయాన్ని వెచ్చించి, దూరప్రయాణం చేసి మరీ రక్తదానం చేయడం ఆయన సేవా నిరతికి అద్దం పడుతోంది.

రక్తదానంతో ఒకరి ప్రాణానికి భరోసా!

నేటి సమాజంలో స్వార్థం పెరుగుతున్న తరుణంలో తోటి మనిషి కష్టంలో ఉన్నాడని తెలుసుకుని, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సమయంలో రక్తం అత్యవసరంగా అవసరమైనప్పుడు స్పందించి రక్తదానం చేయడం ద్వారా ఒక కుటుంబానికి ఆశాకిరణంగా నిలిచారు. రక్తదానం అనేది కేవలం దానం మాత్రమే కాదు.. ఆపదలో ఉన్నవారికి జీవితంపై ఆశ కల్పించే గొప్ప మానవతా సేవ. గుర్రాల నవీన్ చేసిన ఈ సేవా కార్యక్రమం తిమ్మాపల్లి గ్రామ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

యువతకు ఆదర్శంగా నవీన్ సేవాభావం!

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే మంచి మనసు, సమయానికి స్పందించే గుణం ప్రతి ఒక్కరిలో ఉండాలని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. అత్యవసర సమయంలో



ముందుకొచ్చి రక్తదానం చేసిన గుర్రాల నవీన్‌ను గ్రామస్థులు, యువకులు పలువురు అభినందిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నారు.

చిన్న మల్లారెడ్డిలో అభివృద్ధి పనులపై స్పెషల్ ఆఫీసర్ పరిశీలించిన శ్రీధర్ రెడ్డి

వి.బి.జి. రామ్ జీ పనులు, ఇందిరమ్మ ఇళ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సంరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి

కామారెడ్డి రూరల్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) గ్రామాభివృద్ధి పనుల నాణ్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న వి.బి.జి. రామ్ జీ పనుల పురోగతిని పరిశీలించి, పనుల నిర్వహణ, నాణ్యత, ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, పనుల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకొని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పాఠశాలలు, అంగన్‌వాడీల నిర్వహణపై ఆరా

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, చిన్నారులకు అందించే సేవలు, కేంద్రాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని సంబంధిత సిబ్బందికి సూచించారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంతలు (సోక్‌పిట్లు) ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇప్పటికే ఉన్న ఇంకుడు గుంతలను సక్రమంగా నిర్వహించేలా చూడాలని తెలిపారు. వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకునే అలవాటును ప్రజల్లో పెంపొందించాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నీటి కొరతను అధిగమించేందుకు గ్రామస్థులు, ప్రజాప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రాధాన్యం

గ్రామంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిధులు ప్రజల సంక్షేమానికి



ఉపయోగపడేలా ప్రతి పనిని బాధ్యతాయుతంగా పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి చిన్న మల్లారెడ్డి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ భీమయాల లక్ష్మి రాజు, సంబంధిత శాఖల అధికారులు, టీఏ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు2026 ఘనంగా నిర్వహణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు--2026లో భాగంగా జిల్లా స్థాయి యువజన సాంస్కృతిక పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందన్ నాయక్ , మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకత మరియు కళా నైపుణ్యాలను వెలికితీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువత ఇలాంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని స్వామి వివేకానందుని ఆశయాలు, సందేశాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జానపద బృంద గానం, జానపద బృంద నృత్యం, నాటిక, చిత్రలేఖనం మరియు కవితా రచన తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులతో పాటు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన విజేతలు రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న యువజన సాంస్కృతిక పోటీలలో కామారెడ్డి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ పి. వెంకట్ ,టి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మనోహర్ , అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ఆర్కె విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి ,అధ్యక్షులు నోముల మధుసూదన్ రెడ్డి , పి ఈ టి ఏ టి ఎస్ జనరల్ సెక్రటరీ బాణాల భాస్కర్ రెడ్డి , వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, న్యాయ నిర్ణేతలు రెడ్డి రాజయ్య, బొంపల్లి భవాని, మణిదీపిక, శ్రీనివాస్ యాదవ్, బి. రేణుక, డి. సంధ్య తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ముఖ్య అతిథులు, న్యాయ నిర్ణేతలు, ఉపాధ్యాయులు, కళాశాలల ప్రతినిధులు మరియు పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కామారెడ్డి జిల్లా

తెలంగాణ ముదిరాజ్ మహాసభ

ప్రధాన కార్యదర్శి కొరవి నరసింహులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల చెందిన ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు మాట్లాడుతూ...! బుధవారం రోజున ప్రెస్ నోట్ విడుదల చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని బి సి డి నుంచి బిసి ఏ లకు మార్చాలని ప్రత్యేకంగా డిమాండ్ కులగన చేయాలని నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం బీసీడీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలి.మాట ఇచ్చి కావున మార్చిన కుల గణన చేసిన తర్వాత మార్చాలని ప్రత్యేకంగా డిమాండ్ బీసీలను మాటలతో ప్రభుత్వం మోసం చేయకూడదని ప్రతి కులాన్ని కుల గణన చేసి ప్రతి ఒక్కలకు న్యాయం చేయాలని సంఖ్యాపరంగా పదవులు గాని నామినేట్ పోస్టులు గానీ ఎమ్మెల్యే పోస్టు గాని జెడ్పిటిసి పోస్టు గాని ఎంపీటీసీలు గాని ప్రతి ఒక్కటి కులగనన చేసిన తర్వాత బీసీడీ నుంచి ఎలా ఎంతమంది ఉన్నారు. ప్రత్యేకంగా దృష్టి పెట్టి అందరికీ న్యాయం చేయాలని ప్రతి ఒక్కరికి సంఖ్యాపరంగా న్యాయం చేస్తారని కామారెడ్డి జిల్లా మండల్ చెందిన బిబిపేట మండలం నుండి పిలుపుమేరకు కులగనన కల్పించాలని లేనిపక్షంలో బీసీలమంతా ఎవరికి క్లారిటీ లేకుండా పోయినది కావున ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేసి వెంటనే నివేది ప్రతి ఒక్కరికి దాని ప్రకారం ప్రతి ఒక్కరికి పనులు కూడా కల్పించాలని ఎవరు ఏ కులంలో ఉన్న ఆహాలకు పనుబాట్లు కూడా ఇవ్వాలని ఒకటి రెండు కాదు బిసి డి నుంచి ఎలో ఎంతో బీసీ కులాలు ఉన్నందున అందులో కులగనన మళ్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కులగనన చేయండి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వ్యాక్సినేషన్

మెడికల్ ఆఫీసర్స్ సురేష్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి) రామారెడ్డి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ సురేష్ తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ శిబిరం నిర్వహించబడుతుంది. 14 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్న బాలికలకు మాత్రమే ఈ వ్యాక్సిన్ ఇవ్వబడుతుంది. 15 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న బాలికలకు ఈ వ్యాక్సిన్ అర్హత లేదు.

తీసుకురావలసిన ధృవీకరణ పత్రాలు ...!

1. రేషన్ కార్డు
2. ఆధార్ కార్డు

హెచ్ పి వి వ్యాక్సిన్ ఉపయోగాలు...!

వైరస్ వల్ల కలిగే ఇన్ఫెక్షన్‌ను నివారించడంలో ఈ వ్యాక్సిన్ సహాయపడుతుంది. ముఖ్యంగా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ మరియు డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు అర్హత కలిగిన ప్రతి బాలికకు హెచ్ పి వి వ్యాక్సిన్ అందేలా చూడాలి. తల్లిదండ్రులు తమ 14 సంవత్సరాల అర్హత కలిగిన బాలికలను తప్పనిసరిగా ఈ శిబిరానికి తీసుకువచ్చి వ్యాక్సిన్ వేయించవలసిందిగా కోరడమైనది.అర్హత కలిగిన ఒక్క బాలిక కూడా వ్యాక్సినేషన్‌కు దూరం కాకూడదు.



ఇస్రోజివాడికి పీఎం-ఏజేఏవై పథకం సర్వేలో అవకాశం





కామారెడ్డి రూరల్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన పీఎం-ఏజేఏవై (ప్రధానమంత్రి అనుసూచిత కులాల అభ్యుదయ్ యోజన) పథకం కింద సర్వే నిర్వహించేందుకు అవకాశం లభించడం పట్ల గ్రామ సర్పంచ్ చిందం మల్లేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేశ్ మాట్లాడుతూ.. గ్రామానికి పీఎం-ఏజేఏవై పథకం సర్వేలో అవకాశం కల్పించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా గ్రామంలోని కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ప్రస్తుత మౌలిక సదుపాయాలు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో సేకరించిన వివరాల ఆధారంగా గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి, ప్రభుత్వ పథకాల ద్వారా మరిన్ని నిధులు, సదుపాయాలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని, అధికారులు అడిగిన వివరాలను సక్రమంగా తెలియజేయాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే ఇలాంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, వార్డు సభ్యులు దుబ్బాక సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గర్గుల్ కార్యదర్శి శోభ, శబ్దపూర్ తండా కార్యదర్శి భరద్వాజ్, శబ్దపూర్ కార్యదర్శి లింగం, గూడెం కార్యదర్శి సంగీత, రాఘవాపూర్ కార్యదర్శి మాధవీలత, ఉగ్రవాయి కార్యదర్శి శ్రీనివాస్, ఇస్రోజివాడి కారోబార్ రాకేష్, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, కృప, బాలమల్లు రాజమల్లు మహేష్ రవి తిరుపతి గ్రామపంచాయతీ సిబ్బంది లింగం మల్లయ్య మల్లేష్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి

నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి – వీబీజీ రామ్ జీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో హెప్సీబా రాణి





కామారెడ్డి రూరల్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి) ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు, గ్రామ ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలని ఎంపీడీవో హెప్సీబా రాణి సూచించారు. నీటి కొరతను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని రైతు వేదికలో గ్రామస్తులు, రైతులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో హెప్సీబా రాణి, తహసీల్దార్ హేమబిందు, వీబీజీ రామ్ జీ ఏపీఓ అన్నపూర్ణ హాజరై ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం తగ్గే అవకాశాలు, భవిష్యత్తులో తలెత్తే నీటి సమస్యలు, వాటిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వివరించారు.

నీటి సంరక్షణే భవిష్యత్తుకు భరోసా

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, సోక్‌పిట్లు నిర్మించుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని వివరించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం నీటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని కోరారు.

వీబీజీ రామ్ జీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

అలాగే వీబీజీ రామ్ జీ పథకం కింద గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో వాటిని అమలు చేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులను గుర్తించి పథకాన్ని సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ముందస్తు జాగ్రత్తలతో నీటి సమస్యలకు చెక్

వాతావరణ మార్పుల ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసుకుని గ్రామస్థాయిలో నీటి సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని అధికారులు సూచించారు. గ్రామ ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఇబ్బందులను కొంతవరకు నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వీబీజీ రామ్ జీ టెక్నికల్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పీఎం శ్రీ కబడ్డీ పోటీలకు కామారెడ్డి విద్యార్థి ఎంపిక

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన మొహమ్మద్ ఇలియాస్

కామారెడ్డి, రూరల్ నవంబర్ 4 (ప్రజాజ్యోతి) క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి పట్టణంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మొహమ్మద్ ఇలియాస్ రాష్ట్రస్థాయి పీఎం శ్రీ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 30-10-2026న నిర్వహించిన కామారెడ్డి జిల్లా స్థాయి పీఎం శ్రీ క్రీడా పోటీల్లో ఇలియాస్ తన అద్భుతమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రతిభ కనబరిచాడు. దీంతో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించాడు. ఈ విషయాన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కె. హీరాలాల్ వెల్లడించారు.



రాష్ట్రస్థాయి పీఎం శ్రీ క్రీడా పోటీలు నవంబర్ 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఇలియాస్ పాల్గొని మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి విద్యార్థి మొహమ్మద్ ఇలియాస్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఆత్మవిశ్వాసంతో ఆడి విజయాన్ని సాధించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొని విద్యార్థికి అభినందనలు తెలియజేశారు

వీబీజీ-రామ్ జీ పథకంలో భాగంగా జలసిరి పనుల్లో పురోగతి సాధించాలి



ఎల్లారెడ్డి -నవంబర్ -4(ప్రజా జ్యోతి) వీబీజీ-రామ్ జీ పథకంలో భాగంగా జలసిరి పనుల్లో పురోగతి సాధించాలని ఎంపీడీఓ తాహెరా బేగం అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రైతువేదికలో ఉపాధి హామీ మెట్లకు వీబీజీ-రామ్ జీ (వికసిత్ ఇండియా – గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్) కింద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో మేట్లను భాగస్వాములను చేసేందుకు ఈ శిక్షణ నిర్వహించస్తునమాని అన్నారు. కూలీల సమీకరణ, జలసిరి పనులు తదితర అంశాల్లో మేట్ల పాత్రపై అవగాహన కల్పించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న జలసిరి పనులు, ఫారం పాండ్, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం, బోర్వెల్ రీఛార్జ్ సక్టర్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వికసిత భారత్ – గ్రామీణ ఉపాధి, జీవనోపాధి మిషన్ హామీ పథకం తదితర పథకాలపై సంబంధిత పనులపై అవగాహన కల్పించారు. ఎల్ నినో నేపథ్యంలో జలసిరి పథకానికి ప్రాధాన్యతనిచ్చి లక్ష్యాలను తేదీలోపు పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ పథకం కింద పనిచేసే మేట్లకు రోజుకు రూ.308/- చొప్పున నైపుణ్య వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మేట్లను వచ్చే వారం నుండి క్షేత్రస్థాయిలో విధుల్లోకి తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అధికారుల సమన్వయం కీలకం



ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి..

గ్రామస్థాయి సమీక్ష సమావేశంలో సర్పంచ్ అడపా శ్యామ్

కామారెడ్డి రూరల్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) గ్రామాభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ అన్నారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి సమీక్ష సమావేశాన్ని సర్పంచ్ అడపా శ్యామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వివిధ శాఖల పనితీరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామంలో నెలకొన్న సమస్యలపై విస్తృతంగా సమీక్షించారు. ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సకాలంలో పరిష్కారం చూపాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యత!

గ్రామస్థులు తమ దృష్టికి తీసుకువచ్చే సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాల్లో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యత కాదని, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజలు కలిసికట్టుగా పనిచేసినప్పుడే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేస్తూ క్యాసంపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడపా శ్యామ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తాం



ఎల్లారెడ్డి, నవంబర్ -4(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామని, పూర్తి ప్రక్షాళనతో ఆరోగ్యవంతమైన ఓటర్ల జాబితా తయారు చేస్తామని తహసీల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ ప్రతినిధులతో సమావేశంలో నిర్వహించారు. ఎన్నికల కమిషన్ సర్ తుది ఓటర్ల జాబితా ప్రచురణ గడువును నవంబర్ 30 వరకు పొడిగించిందని ఈ సందర్భంగా రాజకీయ ప్రతినిధులకు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సర్ పనులను వేగవంతం చేసి నిర్దిష్ట సమయంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సర్ ప్రక్రియ మొత్తం పూర్తి పారదర్శకతతో, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు సర్ కి సంబంధించి జరిగిన పనుల నివేదికను చదివి వినిపిస్తూ, ఆ ప్రతులను రాజకీయ పక్షాల ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలు

క్రీడాకారులతో కిక్కిరిసిన ఇందిరాగాంధీ స్టేడియం

ఉత్సాహంగా పాల్గొన్న 900 మంది క్రీడాకారులు

విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎస్‌జీఎఫ్ కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయులు



కామారెడ్డి, రూరల్ నవంబర్ 4 (ప్రజాజ్యోతి) కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులతో స్టేడియం సందడిగా మారింది. ఈ పోటీల్లో దాదాపు 850 నుంచి 900 మంది క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. పరుగు పందాలు, ఇతర అథ్లెటిక్స్ ఈవెంట్లలో క్రీడాకారులు పోటాపోటీగా తలపడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, పట్టుదల, క్రమశిక్షణను పెంపొందించేలా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.పోటీల ముగింపు కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటూ మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ఇంత పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనడంతో ఇందిరాగాంధీ స్టేడియం క్రీడాకారులతో కిక్కిరిసిపోయింది. పోటీల విజయవంతమైన నిర్వహణకు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు, నిర్వాహకులను పలువురు అభినందించారు. ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలు క్రీడాకారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ఘనంగా ముగిశాయి.

పెళ్లి పెద్దగా పోచారం.. వైభవంగా శ్రీనివాసుని కల్యాణం!

రైతునగర్‌లో కనుల పండువగా శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం





బీర్కూర్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామంలో శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి పెళ్లి పెద్దగా వ్యవహరించారు. ఆయన సమక్షంలో వేద పండితుల ఆధ్వర్యంలో భూదేవి, శ్రీలక్ష్మీ సమేత శ్రీనివాసుని కల్యాణం కనుల పండువగా సాగింది. రైతునగర్ గ్రామంలో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహిళా సమైక్య భవనం, కల్యాణ మండపం, వంటశాల, గోదాం నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన శ్రీనివాసుని కల్యాణ మహోత్సవంలో పెళ్లి పెద్దగా పాల్గొని వేడుకను దగ్గరుండి నిర్వహించారు. వేద పండితుడు అభిషేక్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణలు, సంప్రదాయ ఆచారాల మధ్య శ్రీనివాసుని కల్యాణం ఘనంగా నిర్వహించారు. భూదేవి, శ్రీలక్ష్మీ సమేతంగా వైకుంఠవాసుడు శ్రీనివాసుడు కల్యాణ బంధంలో ఏకమయ్యే వేడుకను పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు తిలకించారు. నూతనంగా నిర్మించిన కల్యాణ మండపంలో జరిగిన ఈ వేడుక భక్తులకు కనుల పండువగా నిలిచింది. గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పెళ్లి పెద్దగా వ్యవహరించడంతో కల్యాణ వేడుక మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సవాయిసింగ్, ఎంపీడీఓ శ్రీనిధి, ఎస్సై రాములు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఆగ్రో పరిశ్రమల చైర్మన్ కాసుల బాలరాజు రైతు నగర్ సర్పంచ్ మద్దినేని నాగరాజకుమారి నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు మాజీ ఎంపీపీలు విజయ ప్రకాష్, రఘు, తిమ్మాపూర్ సర్పంచ్ అప్పారావు, బీర్కూర్ తాండ సర్పంచ్ దేవిసింగ్, దామరంచ సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదవండి.. పోలీసు కొలువులు సాధించండి..



శిక్షణ పొందుతున్న యువతకు 11 పుస్తకాలతో కూడిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన కలెక్టర్, ఎస్పీ..

సూర్యాపేట : పోలీసు ఉద్యోగాల సాధనే లక్ష్యంగా నిరుద్యోగ యువత పట్టుదలతో చదివి, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ సూచించారు. లక్ష్యంపై స్పష్టత, సమయపాలన, నిరంతర సాధనతో విజయం సాధించవచ్చని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతకు ఉచితంగా ముందస్తు శిక్షణ అందిస్తున్నారు. ఇందులో భాగంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు కోదాడలోని కేఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ 11 పుస్తకాలతో కూడిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జీవితంలో లక్ష్యం, గమ్యం స్పష్టంగా ఉండాలని, వాటిని చేరుకునేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. పరీక్షల



సమయంలో ఒత్తిడికి గురికాకుండా అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రశ్నాపత్రాలను అధ్యయనం చేసి పరీక్షల సరళిపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా చదివి కనీసం మూడుసార్లు పునశ్చరణ చేసుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 400 మంది పోలీసు ఉద్యోగ ఆశావహులకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, అనుభవజ్ఞులైన పోలీసు సిబ్బందితో బోధన, ఫిజికల్ ఈవెంట్స్‌లో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. మెరుగైన వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తూ అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ కూడా అందిస్తున్నట్లు వివరించారు. ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ.. యువత విలాసాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలని, నిరంతర సాధనతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. శిక్షణలో లభిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. 1,400 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా 400 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాల అభ్యర్థులకు ప్రయాణ



ఇబ్బందులు కలగకుండా కోదాడలోనే 200 మందికి శిక్షణ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి ఒక్కరూ పోలీసు ఉద్యోగం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాలపై అవగాహన శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే సైబర్ నేరాల గురించి వివరించారు. స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ సైబర్ సెక్యూరిటీ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఇన్‌స్పెక్టర్లు రామారావు, శివకుమార్, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ఐలు సాయిరాం, సురేష్, అన్వర్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడి దంపతులపై దాడి.. చర్యలు తీసుకోవాలని ఏసీపీకి ఫిర్యాదు





కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ 4: ఇనాయత్ నగర్ గ్రామానికి చెందిన బీజేపీ కమ్మర్ పల్లి మండల ఉపాధ్యక్షుడు రవి, ఆయన భార్యపై వారం రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దాడికి పాల్పడినట్లు బీజేపీ నాయకులు బుధవారం ఒక ప్రకటన లో ఆరోపించారు. ఈ ఘటనలో రవి కాలు, చేయి విరగడంతో పాటు తలకు గాయాలయ్యాయని, ఆయన భార్య చేతులు కూడా విరిగాయని తెలిపారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి బాధిత దంపతులను పరామర్శించారు. అనంతరం ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి కి కలిసి దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేయాలని కోరినట్లు చెప్పారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు పునరావృతం కాకుండా చూడాలని, కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి, మోర్తాడ్ మండల అధ్యక్షుడు శివానంద్ రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, చింత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ఆరుగురు పట్టివేత



రూ.15,860 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం

బీర్కూర్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) బీర్కూర్ మండలంలోని అన్నారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై బుధవారం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్ఐ రాములు సిబ్బందితో కలిసి దాడి చేసి ఆరుగురిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.15,860 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, రెండు మోటార్‌సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ రాములు హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇలాంటి కార్యకలాపాలపై పోలీసుల నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు



సదాశివనగర్ మండలానికి 05 గ్రామపంచాయతీ భవనాలు మంజూరు

ప్రతి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు కృషి ప్రజలకు అభినందనీయకం

సదాశివనగర్, నవంబర్ 04 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం నూతన గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరు అయ్యాయని సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి అన్నారు. మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సదాశివ నగర్ మండలానికి 05 గ్రామపంచాయతీ భవనాలు మంజూరు అయ్యాయి అన్నారు.ఈ నూతన భవనాల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు, ప్రజలకు గ్రామ పంచాయతీ సేవలు మరింత చేరువ కానున్నాయి.మండలంలో గ్రామపంచాయతీ భవనాలు మంజూరైన గ్రామాలు భూంపల్లి,యాచరంవజ్జేపల్లి తండా,సజ్జా నాయక్ తండా మరియు మార్కల్ గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ పనులు మంజూరు అవ్వడం ఎల్లారెడ్డి అసెంబ్లీ ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు. కృషి అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రగతికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ రావు. కు ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

అఖిల్ స్మృతిలో సేవా కార్యక్రమం.. నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ



అన్న భరత్, కుటుంబ సభ్యుల సహకారంతో

బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

బీర్కూర్,నవంబర్ 4 (ప్రజాజ్యోతి):ఇటీవల అకాల మరణం చెందిన మేరు అఖిల్ జ్ఞాపకార్థం బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. అఖిల్ అన్న, లయన్స్ క్లబ్ సభ్యుడు మేరు భరత్ తన కుటుంబ సభ్యుల సహకారంతో నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్‌కే యూసుఫ్, పోతురాజు గంగామణి కుటుంబాలకు 25 కిలోల చొప్పున మొత్తం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. మరణించిన వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గాండ్ల సాయికృష్ణ, జోన్ చైర్మన్ సీతలే రమేష్, మాజీ జోన్ చైర్మన్ కొట్టూరి సంతోష్, సీనియర్ లయన్ మేకల విఠల్, లయన్ కందకుర్తి సంతోష్ , సభ్యులు మేరు భరత్, నగేష్ యాదవ్‌తో పాటు గ్రామస్తులు ఇంగు రాములు, ఖలీం, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీలో శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థి ప్రతిభ

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విలాస్ రాథోడ్ ఎంపిక



కామారెడ్డి రూరల్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) క్రీడారంగంలో శ్రీ సాయి విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థి ప్రతిభ చాటుకున్నాడు. కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన 36వ సబ్ జూనియర్ అసోసియేషన్ కబడ్డీ పోటీల్లో సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలోని శ్రీ సాయి విజ్ఞాన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి విలాస్ రాథోడ్ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో తన ఆటతీరుతో ప్రతిభను చాటుకున్న విలాస్ రాథోడ్ నవంబర్ 12, 13, 14 తేదీల్లో వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థుల్లో ఆనందం నింపింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు విద్యార్థి విలాస్ రాథోడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో ఆడి మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఈ సందర్భంగా తెలిపారు.

తోర్తి గ్రామంలో భూముల రీ సర్వే పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్



ప్రజాజ్యోతి, ఏర్గట్ల:ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్యా బుధవారం ఏర్గట్ల మండలంలోని తోర్తి గ్రామాన్ని సందర్శించి, అక్కడ కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సర్వే బృందాన్ని ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్, మండల సర్వేయర్ అజయ్ కుమార్, గ్రామ పాలన అధికారి తుర్తి భూమన్న, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును సందర్శించిన కలెక్టర్

బయో మైనింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశం

రోడ్లపై పశువులను వదిలితే.. కేసులు పెట్టండి

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి) : ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును కలెక్టర్ బుధవారం సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికి తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. ప్రతి రోజు సగటున 600 మెట్రిక్ టన్నుల చెత్తను బయో మైనింగ్ జరుపుతుండగా, దానిని వెయ్యి మెట్రిక్ టన్నులకు పెంచాలని కలెక్టర్ సూచించారు. డంపింగ్ యార్డు ప్రాంతంలో ఖాళీ స్థలాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనం పెంపొందించాలని అన్నారు.



డంపింగ్ యార్డు ప్రాంతం అంతా కవర్ అయ్యేలా సోలార్ ప్యానెల్స్ తో పని చేసే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వ్యర్థాల శుద్ధి ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. డంపింగ్ యార్డు ప్రదేశంలోని రోడ్డుకు ఆనుకుని ఇరువైపులా వ్యర్థాలను పోగు చేయకుండా దూరంగా తరలించాలని అన్నారు.

రోడ్లపై పశువులను వదిలితే కేసులు నమోదు చేయండి

రోడ్లపై ఎక్కడబడితే అక్కడ పశువులు సంచరించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.



డంపింగ్ యార్డు ప్రాంతంతో పాటు నగరంలోని ప్రధాన రహదారులపై ఆవులు, ఇతర పశువులు ఎక్కడబడితే అక్కడ సంచరిస్తుండడం గమనించిన కలెక్టర్ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై పశువుల సంచారం వల్ల వాహన చోదకులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పశువులు రోడ్లపై సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లపై పశువులను వదిలితే కేసులు నమోదు చేయాలని, జరిమానాలు విధించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

ఎల్ నినో ప్రభావంతో పంట మార్పిడిపై రైతులకు అవగాహన



కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ 04:ఎల్ నినో ప్రభావంతో యాసంగి పంటల సాగులో పంట మార్పిడి చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉప్లూరు గ్రామ పంచాయతీలో బుధవారం రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉందని, దీనివల్ల సాగునీరు, తాగునీటిపై తీవ్ర ప్రభావం పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేసుకునే పంటలను ఎంచుకోవాలని కోరారు.యాసంగిలో పెసర, మినుము, శనగ, జొన్న, సజ్జ వంటి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, గ్రామ కార్యదర్శి సౌందర్య, రైతులు బోనగిరి భాస్కర్, బద్దం రమేష్, నరేష్, రాకేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

గో సేవ పరీక్షలు కోటగిరి జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ నందు నిర్వర్తించడం జరిగింది.

కోటగిరి, నవంబర్ 4, ప్రజా జ్యోతి. గో సేవా పరిరక్షణ కోటగిరి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ , శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిల్లలకు టాలెంట్ టెస్ట్ బుధవారం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఇలాంటి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తే వారికి జ్ఞాపకము జ్ఞానము పోటీ పరీక్షలకు ఏ విధంగా హాజరుకావాలని వారికి తెలుస్తుంది అని ఆయన వివరించారు టాలెంట్ టెస్ట్ లో విద్యార్థిని విద్యార్థులు దీంట్లో సెలెక్ట్ అయిన ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు వాళ్లు స్టేట్ లెవెల్ ఎగ్జామ్ కు ఎన్నిక ఎంపిక నిర్వహించడం జరుగుతుందన్నారు. కోటగిరి రుద్రూర్ పోతంగల్ మండలంలోని గోసే విభాగ్ సేవా కార్యకర్త తోట శ్రీకాంత్, గోసే విభాగ్ నిజాంబాద్ రాజేశ్వర్, జి రాజ్ కుమార్, పాల్గొనడం జరిగింది కోటగిరి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు , ఎంఈఓ , శ్రీనివాసరావు చేతుల మీదుగా ఎగ్జామ్ను నిర్వహించడం జరిగింది.



నేడు నగరంలో నీటి సరఫరా నిలిపివేత

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి): పైపులైన్ మరమ్మతులతో గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది మున్సిపల్ అధికారులు తెలిపారు.అలీ సాగర్ ఫీడర్ పైపులైన్‌కు సంబంధించి రైల్వే కమాన్ వద్ద 500 ఎంఎస్ పైపులైన్ మరమ్మతు పనులు చేపడుతున్న నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో నాందే వ్ వాడ, హమాల్ వాడి, సుభాష్‌నగర్, ఆదర్శనగర్, గౌతమ్‌నగర్, దుబ్బ, ఖిల్లీ వాడి, ఎల్లమ్మగుట్ట, కంటేశ్వర్, చంద్రశేఖర్ కాలనీ, గంగాస్థాన్, ఇస్లాంపుర కాలనీ, అశోక్‌నగర్, వినాయకనగర్ ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంద ని నిజామాబాద్ నగరపాలక సంస్థ అధికారులు ప్రజలకు సమాచారం అందించారు. పైపులైన్ మరమ్మతు పనులకు ప్రజలు సహకరించాలని కోరారు.

జిల్లాస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 4 సిర్నాపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడలలో ధర్పల్లి గ్రామానికి చెందిన లిటిల్ ఆర్ట్స్ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు దీంతో వారు జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారు అండర్ 17 కబడ్డీ విభాగంలో ఎస్.కె గౌస్ జి వేదాంత్ అండర్ 14 విభాగంలో ఎం గణేష్ బి శ్రీ వర్ధన్ బి ప్రవీణ్ ఎంపిక అయ్యారు అలాగే వాలీబాల్ విభాగంలో ఎం గణేష్ ఎంపిక అయ్యారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి.ఎ. శ్రీకాంత్ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పి టి విజయ్ వార్డెన్ వెంకటేష్ పాల్గొన్నారు

చెట్ల నరికివేతపై అటవీశాఖ అధికారుల ఆగ్రహం



వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవు: ఎఫ్ఆర్ఓ రవి మోహన్ భట్

ఇందల్వాయి(ప్రజా జ్యోతి) నవంబర్. 4 ఇందల్వాయి: జక్రాన్‌పల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 1457/4/2/2లో 17 మోతుకు చెట్లు, ఒక వేప చెట్టును నరికివేసినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి నిజామాబాద్‌కు చెందిన సర్దార్ జస్పాల్ కపుల్ సింగ్‌గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఇందల్వాయి ఎఫ్ఆర్ఓ రవి మోహన్ భట్ మాట్లాడుతూ.. వాల్టా చట్టం ప్రకారం చెట్లను అనుమతి లేకుండా నరికివేయడం, అడవి జంతువులను వేటాడడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. విలువైన చెట్లను నరికివేయడం విచారకరమని, ప్రకృతి సంపదను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మండల ప్రజలకు, గ్రామాల ప్రజలకు పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షణిక ప్రయోజనాల కోసం చెట్లను నరకడం, అడవి జంతువులను చంపడం, అటవీ భూములను ఆక్రమించడం వంటి చర్యలకు పాల్పడితే వాల్టా చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్ అటవీశాఖ అధికారి, సెక్షన్ ఆఫీసర్ సురేందర్, ఎఫ్ఆర్ఓ రవి మోహన్ భట్, బీట్ అధికారులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా కబడ్డీ శిక్షణ శిబిరానికి జిల్లా క్రీడాకారిణులు ఎంపిక

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 4 డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఖేలో ఇండియా కబడ్డీ టోర్నమెంట్‌కు సంబంధించి నిర్వహించే శిక్షణ శిబిరానికి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారిణులు ఎంపికయ్యారు. ఈ నెల 1వ తేదీ నుంచి హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న ఖేలో ఇండియా కబడ్డీ శిక్షణ శిబిరానికి సిరివెన్నెల, గౌతమి ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ఇద్దరు క్రీడాకారిణులు ఇందల్వాయి మండల కేంద్రంలోని టీజీ టీడబ్ల్యూఆర్జేసీ బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా నుంచి ఖేలో ఇండియా శిక్షణ శిబిరానికి ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ, క్రీడాకారిణులకు అభినందనలు తెలిపారు.





దీపావళి పండుగ సందర్భంగా పేకాట పూర్తిగా నిషేధం



పేకాట ఆడినా,ఆడించినా కఠిన చర్యలు తప్పవు -- పోలీస్ కమిషనర్ వెల్లడి

పండుగ నేపథ్యంలో స్పెషల్ టీం లు మరియు పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు

బాల్కొండలో,(ప్రజాజ్యోతి) నవంబర్ 4: దీపావళి పండుగ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో పేకాటను పూర్తిగా నిషేధించినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ తెలిపారు.పండుగ సమయంలో ఎవరైనా పేకాట ఆడినా , పేకాట స్థావరాలు నిర్వహించినా, ఇతరులను పేకాట ఆడేందుకు ప్రోత్సహించినా లేదా పేకాట నిర్వహణకు సహకరించినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పేకాటపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి , ఎక్కడైనా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారిచేసారు.ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా పేకాట ఆడుతున్నా,ఆడిస్తున్నా లేదా పేకాట నిర్వహణకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిసినా వెంటనే నిజామాబాదు పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659700 కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు. పండుగ నేపథ్యంలో స్పెషల్ టీం లు మరియు పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ప్రజలు సహకరించాలి పండుగను ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలి.

భీంగల్ ఎస్సైగా చిరంజీవి బాధ్యతల స్వీకరణ

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 4 నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని భీంగల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా చిరంజీవి బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్‌లో విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విధులకు సంబంధించిన రికార్డులపై సంతకాలు చేసి అధికారికంగా బాధ్యతలు నిర్వహించడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, సమస్యలు ఎదురైనప్పుడు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అన్నారు



బోధనలో అంబులెన్స్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్ సంపత్, సూపర్వైజర్ స్వరాజ్.



కోటగిరి, నవంబర్ 4, ప్రజా జ్యోతి.నిజాంబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్ సూపర్వైజర్ బోధనలోని బోధన్ అంబులెన్స్ ను మరియు పోతంగల్ అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసి ఆంబులెన్స్ లో పనిచేస్తున్న పరికరాలను అడిగి తెలుసుకున్నారు. మరియు కాలం చెల్లిన మందులను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆయన సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందించాలని వివరించారు. అంబులెన్స్ లో వైద్య పరికరాలను పరిశీలించి వాటి పనితీరును ఎప్పటికప్పుడు ప్రజలకు అందే విధంగా సేవలను అందించాలని టెక్నీషియన్స్ కి సూచనలు చేశారు. అంబులెన్స్ కు వచ్చిన ప్రతి ఫోను కూడా అత్యవసరమే భావించి వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. అంబులెన్స్ లో రికార్డులను పరిశీలించి టెక్నీషియన్ మరియు పైలట్కు తగిన సూచనలు చేశారు. అంబులెన్స్ వచ్చిన ప్రతి ఫోన్ కాలనీ స్పందించి ఇన్ టైంలో వైద్యం అందే విధంగా హాస్పటల్ కు చేర్చే వరకు అంబులెన్స్ బాధ్యతని ఆయన వివరించారు. అంబులెన్స్ లో పరికరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకొని వాటి పనితీరును గమనిస్తూ ఉండాలని టెక్నీషియన్స్ కు సూచనలు చేశారు. ఈ తనిఖీలు బోధన్ అంబులెన్స్ సిబ్బంది పైలెట్ జావిద్, టెక్నీషియన్ మాధవ్, పోతంగల్ అంబులెన్స్ సిబ్బంది ఎండి కలీం, మరియు టెక్నీషియన్ కె నారాయణ, పాల్గొన్నారు.

డీసీఎంఎస్ ఇంచార్జి చైర్‌పర్సన్‌గా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): నిజామాబాద్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఇంచార్జి చైర్‌పర్సన్‌గా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజాగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. డీసీఎంఎస్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, రైతులకు సహకార రంగం ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వారికి సూచించారు.



బుస్సాపూర్‌లో వీధి రహదారికి అడ్డుకట్ట

12 ఏళ్లుగా వినియోగంలో ఉన్న దారిపై హక్కుల వివాదం

రాళ్లు అడ్డుపెట్టి రాకపోకలకు ఆటంకం

100 కుటుంబాలకు ఇబ్బందులు

ఫిర్యాదు చేసినా స్పందనేది?

గ్రామపంచాయతీ పాలకవర్గం మౌనం ఎందుకు

మెండోరా, (ప్రజా జ్యోతి) నవంబర్ 4: మెండోరా మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో ఏళ్లుగా ప్రజలు వినియోగిస్తున్న వీధి రహదారికి అడ్డుగా రాళ్లు ఏర్పాటు చేయడంతో వివాదం నెలకొంది. సుమారు 12 ఏళ్లుగా రాకపోకలకు ఉపయోగిస్తున్న మార్గాన్ని ఓ కుటుంబం తమ సొంత స్థలమని పేర్కొంటూ అడ్డుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో దాదాపు 100 కుటుంబాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

స్థానికుల కథనం ప్రకారం సుమారు రెండున్నరేళ్ల క్రితం రహదారిపై రాళ్లు అడ్డుగా ఏర్పాటు చేయడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది.ఈ సమస్యను పరిష్కరించాలని బాధితులు సుమారు 15 రోజుల క్రితం గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు. దీంతో గత సోమవారం ప్రజావాణిలోనూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సమస్యకు పరిష్కారం చూపకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా అవసరాల కోసం వినియోగంలో ఉన్న దారికి అడ్డంకులెందుకు

ఈ మార్గం వెంబడి మిషన్ భగీరథ నీటి పైపులైన్, విద్యుత్ స్తంభాలు,33 కేవీ విద్యుత్ లైన్లు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. గతంలో దేవుని ఊరేగింపు, ఈ రోడ్డుపై ఉన్న ఇండ్లకు మంచి,చెడు కార్యక్రమాలకు సహా ఇతర అవసరాల కోసం కూడా ఈ మార్గాన్ని వినియోగించినట్లు పేర్కొంటున్నారు.ఇన్నేళ్లుగా ప్రజలు నడిచిన దారిపై ఇప్పుడు అడ్డంకులు సృష్టించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరమైతే గతంలో ఈ మార్గాన్ని వినియోగించిన విషయాన్ని గ్రామస్థులను విచారించి నిర్ధారించుకోవచ్చని బాధితులు అంటున్నారు.

గ్రామపంచాయతీ పాలకవర్గం మౌనం ఎందుకు

గ్రామంలో ప్రజలకు సంబంధించిన రహదారి సమస్యపై ఫిర్యాదులు అందినప్పటికీ గ్రామపంచాయతీ పాలకవర్గం నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత పాలకవర్గంపై లేదా? ఫిర్యాదులు అందినా సమస్య పరిష్కారానికి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అనే ప్రశ్నలు గ్రామస్థుల్లో వ్యక్తమవుతున్నాయి.



రోడ్డు ఎవరిది? హక్కులు తేల్చేదెప్పుడు?

ఏళ్లుగా వినియోగంలో ఉన్న మార్గంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో,రహదారికి సంబంధించిన భూమి రికార్డులు, గ్రామపంచాయతీ రికార్డులు,అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉంది.కేవలం ఆరోపణల ఆధారంగా కాకుండా, అధికారిక విచారణ ద్వారా రహదారి స్థితిపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి,రహదారి హక్కులపై స్పష్టతనిచ్చి,నిబంధనల ప్రకారం సమస్యను పరిష్కరించాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగించి న్యాయం చేయడంలో అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం ఇకనైనా చొరవ చూపుతాయా? లేక ప్రజలు ఫిర్యాదులు చేస్తూనే ఉండాలా అన్నది వేచి చూడాలి.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థిని

స్వర్ణ పతకాన్ని సాధించిన రెబ్బ హరిప్రియ.

సిరికొండ, ప్రజా జ్యోతి అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2, 2026 వరకు నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అంతర్‌జిల్లా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2026--27 బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా జట్టు ఛాంపియన్‌గా నిలిచి అద్భుత విజయాన్ని సాధించింది. ఈ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని రెబ్బ హరిప్రియ తన క్రీడా ప్రతిభను చాటుతూ జట్టు విజయంలో భాగస్వామిగా నిలిచి స్వర్ణ పతకాన్ని సాధించింది. జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హరిప్రియ, రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ ప్రదర్శనతో జట్టు విజయానికి తోడ్పడి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన విద్యార్థిని రెబ్బ హరిప్రియను సాఫ్ట్‌బాల్ అసోసియేషన్



ప్రతినిధులు శోభన్, నవీన్, గంగామోహన్ అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు.బుధవారం పాఠశాలలో విద్యార్థిని హరిప్రియను ప్రత్యేకంగా అభినందిస్తూ,



ఆమె విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లను ప్రశంసించారు. క్రీడల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చదువుతో పాటు క్రీడలకు కూడా పాఠశాల సమాన ప్రాధాన్యతనిస్తుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

నీలా మోసాలు చేయడం మా ఎమ్మెల్యేకు చేతకాదు

ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోం

షాద్ నగర్ కాంగ్రెస్ నేత రఘు నాయక్ హెచ్చరిక

షాద్‌నగర్ అభివృద్ధిని చూసి ఓర్వలేకే విష్ణువర్ధన్ రెడ్డి అసత్య ప్రచారాలు

ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఎమ్మెల్యేపై చవకబారు విమర్శలా?

విష్ణువర్ధన్ రెడ్డి వ్యాఖ్యలకు గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ ఆగ్రహం

పాలమూరు సొంత రాజకీయ కుంపటి తప్ప మరొకటి కాదు

జూనియర్ కేఏ పాల్ చేతలు మానుకో..!

షాద్ నగర్ : నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తున్న స్థానిక శాసనసభ్యుడిపై షాద్ నగర్ జూనియర్ కేఏ పాల్ గా పేరు గాంచిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నిరాధారమైన, చవకబారు ఆరోపణలు చేస్తే సహించేది లేదని గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల స్థానిక నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యేను ఉద్దేశించి చేసిన విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యేకు పనులు చేయడం చేతకాదని, పరిపాలనపై అవగాహన లేదంటూ మాట్లాడటం విష్ణువర్ధన్ రెడ్డి అజ్ఞానానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిని ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని, అయితే అభివృద్ధిని విస్మరించి వ్యక్తిగత విమర్శలు, బెదిరింపు ధోరణికి దిగితే ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరని స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల ప్రగతిని చూడండిఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో నిధులు మంజూరై అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని రఘు నాయక్ పేర్కొన్నారు. ప్రజల రాకపోకలు, దర్గా మార్గ ప్రయాణికుల సౌకర్యార్థం వై-జంక్షన్ విస్తరణ, ఆర్ అండ్ బి రహదారి పనుల కోసం పార్టీలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి మంజూరు చేయించారని వెల్లడించారు.విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ



జూనియర్ కళాశాల ఆధునికీకరణ కోసం దాదాపు రూ.15 కోట్లు సమీకరించడం జరిగిందన్నారు. కొందుర్గు ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రాజెక్టు కింద సుమారు రూ.250 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు స్వగ్రామంలో అత్యాధునిక 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఏర్పాటుకు నిధులు సాధించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని స్పష్టం చేశారు. 'కామ్రేడ్' పదం వాడే అర్హత నీకు ఉందా?'ఖబర్దార్ కామ్రేడ్' అంటూ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరికలు జారీ చేయడాన్ని రఘు నాయక్ ఎద్దేవా చేశారు. "కామ్రేడ్ అంటే సహచరుడు, ప్రజా ఉద్యమాల్లో కలిసి నడిచే తోటి సోదరుడు అని అర్థం. జాతి నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ సైతం ఆ పదాన్ని గౌరవప్రదంగా ఉపయోగించారు. మతం, కులం పేరిట ప్రజల మధ్య చిచ్చుపెట్టే సిద్ధాంతాలు కలిగిన బిజెపి పార్టీలో ఉండే నాయకులకు 'కామ్రేడ్' పదాన్ని పలికే నైతిక హక్కు లేదు" అని ఘాటుగా బదులిచ్చారు. నిజంగా నియోజకవర్గ ప్రజల క్షేమం కోరే వారైతే ప్రజాసమస్యలపై నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, వాటిని ప్రభుత్వం చిత్తశుద్ధితో స్వీకరిస్తుందని తెలిపారు. అలా కాకుండా మీడియా ముందు మైలేజ్ కోసం అవాకులు చవాకులు పేలితే రాజకీయంగా గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఏ కాంగ్రెస్ పార్టీని అయితే పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తిడుతున్నాడో అదే పార్టీ నుండి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎంపికైన విషయాన్ని మరువద్దని సూచించారు. నువ్వు చేసే పిచ్చి పనులకు ఇక్కడ ప్రజలు జూనియర్ కేఏ పాల్ అని మీపై ప్రచారం చేస్తున్నారని ఇది గమనించుకొని మసలుకోవాలని పేర్కొన్నారు. గతంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ అనుచరుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిని చెంపదెబ్బ కొట్టిన అంశాన్ని సైతం ఆయన ప్రస్తావించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంది తిరుపతి రెడ్డి, మహబూబ్, రమేష్, చంద్రశేఖర్ గౌడ్, చందం నరసింహులు, జంగయ్య, డిప్యూటీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముక్కు పోగులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు ఘన సన్మానం



ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 4 ముప్కాల్ మండల కేందంలో ఇటీవల పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర, జిల్లా శాఖలకు నూతనంగా ఎన్నికైన నాయకులకు బుధవారం ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పీఆర్టీయూ ముప్కాల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఎం. గంగారాం హాజరయ్యారు. ముప్కాల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొండ్రు నవీన్ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులతో పాటు మండల ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగంపేట్, కొత్తపల్లిలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 4 ముప్కాల్ మండలంలోని నాగంపేట్, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం ఉదయం కళ్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. నాగంపేట్ గ్రామంలో సర్పంచ్ దాసరి గంగాధర్ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంతంగి మదన్, పంచాయతీ కార్యదర్శి మంచిర్యాల కవిత, జీపీవో చందు తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ బర్కుంట గంగాధర్ నిశాంత్ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, జీపీవో తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ నగర్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి!



కామారెడ్డి రూరల్ నవంబర్ 4 ప్రజా జ్యోతి ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్.. రూ.1.40 లక్షల నగదు, స్కూటీ స్వాధీనం దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ ఆధ్వర్యంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు కామారెడ్డి పట్టణంలోని కాకతీయ నగర్‌లో పేకాట స్థావరంపై దేవునిపల్లి పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. బుధవారం రాత్రి కాకతీయ నగర్‌లోని ఓ ఇంటిలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. దీంతో దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ తన సిబ్బందితో కలిసి వెంటనే అక్కడికి చేరుకుని దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,40,000 నగదు, ఒక స్కూటీతో పాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పట్టుబడిన ఆరుగురిపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. పేకాట, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా కొనసాగుతుండటంతో నగరంలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవనే సంకేతాలు ఈ దాడితో వెలువడ్డాయి. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు చేపట్టిన ఈ చర్య స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

మెహిదీపట్నం హోటల్లో అగ్నిప్రమాదం

హైదరాబాద్ : మెహిదీపట్నం కింగ్స్ రెస్టారెంట్లో రాత్రి 11:40 గంటలకు అగ్నిప్రమాదం జరిగింది. నూడుల్స్ తయారుచేసే ప్రాంతంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు. లంగర్ హౌస్, అంబర్‌పేట నుంచి ఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్లు చేరుకున్నాయి. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో ఘటన జరిగిందని అధికారులు అనుమానిస్తున్నారు.

నేను శపిస్తే ఎవరూ ఆ శాపం నుంచి తప్పించుకోలేరు కేఏ పాల్, ప్రజాశాంతి పార్టీ

హైదరాబాద్ : అమెరికా మిడ్ టర్మ్ ఎన్నికల్లో ట్రంప్ ఓటమితో ప్రపంచానికి మేలు జరుగుతుంది. యుద్ధ పిపాసులుగా ఉండే నేతలకు ఓటమే ఎదురవుతుందని ప్రజాశాంతి పార్టీ అధినేత కెఏ పాల్ అన్నారు. ఇజ్రాయెల్లో నెతన్యాహూ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇరాన్ యుద్ధం ఆపకపోతే మాజీ స్పీకర్గా మారతావు అంటూ స్పీకర్ మైక్ జాస్సన్ను హెచ్చరించాను. కళ్లు నెత్తికెక్కిన రాజకీయ నేతలు ఎవరికైనా ఇదే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. నేటి ప్రపంచంలో ట్రంప్ కంటే పవర్ఫుల్ నేత ఎవరూ లేరు. ఎన్ని బెదిరింపు కాల్స్ వచ్చినా నేను ట్రంప్ తీరును వ్యతిరేకిస్తూ వచ్చాను. ఇది మన దేశంలో ముఖ్యమంత్రులు, నేతలకు కూడా హెచ్చరికే. మతం పేరుతో గొడవలు పెట్టేవారికి ఇదే నా హెచ్చరిక. బైబిల్ పంచినందుకు మహిళలపై దాడి చేస్తే.. వారిని ఇప్పటికీ అరెస్ట్ చేయలేదు. నేను భారత్ కి తిరిగి వస్తా ఒక్కొక్కరి తాట తీస్తా. నేను శపిస్తే ఎవరూ ఆ శాపం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967